ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 28.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీతో చర్చలు జరపుతారు.
3. గడిచిన 12 ఏళ్లలో భారత్ ఆరోగ్య సంరక్షణ రంగంలో గణనీయమైన పురోగతిని సాధించిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు.
4. ఫిఫా ప్రపంచ కప్‌లో భాగంగా అమెరికాలో జరిగిన గ్రూప్ 'ఎల్' మొదటి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 2-0 తేడాతో పనామాను ఓడించింది. మరో మ్యాచ్‌లో క్రొయేషియా 2-1 తో ఘనాపై విజయం సాధించింది.

----------------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 135 సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే

తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున ప్రసారమవుతుంది.

**NSD**

**-------------------------**

**PM SEYCHELLES VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీతో చర్చలు జరపుతారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన అన్ని అంశాలను సమీక్షించడంతో పాటు, పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకుంటారు. ఈరోజు మోదీ సీషెల్స్ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగిస్తారు, అలాగే అక్కడి ప్రవాస భారతీయులతో ముచ్చటిస్తారు. అనంతరం రోచ్ కైమన్ లో జరిగే జాతీయ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. ఈ వేడుకల్లో భారత రక్షణ దళాల విభాగంతో పాటు, రెండు భారత నౌకాదళ నౌకలు కూడా పాల్గొంటాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. సీషెల్స్ జాతీయ స్వర్ణోత్సవాల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్ చేరుకున్నారు.

**NSD**

**--------------------------**

**GOYAL - INDIA UK**

భారత్-బ్రిటన్ సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం కింద లభించే నూతన అవకాశాలను నిరంతర వ్యాపార వృద్ధిగా మార్చుకోవడానికి, భారతీయ కంపెనీలు బ్రిటన్‌లోని తమ భాగస్వామ్య సంస్థలతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. లండన్‌లో జరిగిన 'భారత్-యూకే వ్యాపార ప్లీనరీ సమావేశానికి నాయకత్వం వహించారు. ఇరు దేశాలకు చెందిన పరిశ్రమల ప్రతినిధులు హాజరైన ఈ ప్లీనరీ సమావేశంలో.. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను బలోపేతం చేయడానికి 'CETA' ఒక ప్రధాన వేదికగా ఉపయోగపడుతుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ

తెలిపింది. దీర్ఘకాలిక పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యాలు, ఆవిష్కరణలు, భారత్-యూకేల మధ్య పటిష్టమైన ఆర్థిక సహకారాన్ని పెంపొందించడానికి ఈ ఒప్పందం దోహదపడుతుంది.

**NSD**

**-------------------------**

**PRESIDENT'S VISAKHAPATNAM VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 30న విశాఖపట్నంలో పర్యటించనున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటన సజావుగా సాగేందుకు వీలుగా ట్రాఫిక్ మళ్లింపులు, భద్రతా సిబ్బంది మోహరింపు, నిఘాతో సహా సమగ్ర భద్రతా చర్యలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.

**NSD**

**-------------------------**

**ANUPRIYA PATEL - HEALTHCARE**

గడిచిన 12 ఏళ్లలో భారత్ ఆరోగ్య సంరక్షణ రంగంలో గణనీయమైన పురోగతిని సాధించిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు. ఒక ప్రైవేట్ మీడియా ఛానల్ నిర్వహించిన 9వ 'డాక్టర్స్ డే కాన్‌క్లేవ్' కార్యక్రమంలో మాట్లాడుతూ ఆమె.... ప్రతి పౌరుడికి అందుబాటులో ఉండే నాణ్యమైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య భరోసా కార్యక్రమాలలో ఒకటైన 'ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన ద్వారా సుమారు 62 కోట్ల మంది ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు. ప్రస్తుతం దేశంలో సుమారు 1 లక్షా 84 వేల 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' ఉన్నాయని, ఇవి రోగులకు ప్రాథమిక చికిత్స అందించే తొలి కేంద్రాలుగా సేవలు అందిస్తూ.. గ్రామీణ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను కల్పిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

---------------------------
**VENEZUELA QUAKE TOLL**
వెనిజులాలో సంభవించిన భూకంపాల వల్ల మరణించిన వారి సంఖ్య 1,430 కి పెరిగింది. కనీసం 68 వేల 900 మంది వరకు కనిపించకుండా పోయినట్లు అధికారులు తెలిపారు. భూకంపం వల్ల తీవ్రంగా నష్టపోయిన వెనిజులాలోని లా గ్వైరా రాష్ట్రంలో కూలిపోయిన శిథిలాల వద్ద తమ ప్రియమైన వారిని వెతకడానికి ప్రజలు, భారీ యంత్రాలు, తాళ్లు, ఇతరత్రా సహాయ సామాగ్రితో ప్రయత్నిస్తున్నారు.

**NSD**

---------------------------
**REV. VP-MSME DAY**
ప్రపంచవ్యాప్తంగా ఏ ఆర్థిక వ్యవస్థ అయినా, MSME రంగం అందించే సహకారంపైనే ఆధారపడి ఉంటుందని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన MSME దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ, భారత్ లో ఈ రంగం మొదటి తరం పారిశ్రామికవేత్తల వ్యవస్థాపక స్ఫూర్తికి ప్రతీక అని కొనియాడారు. దేశం మొత్తం ఎగుమతుల్లో దాదాపు 50 శాతం వాటాను కలిగి ఉంటూనే, ఉన్నత ప్రమాణాలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఎదిగే ప్రయాణంలో ఎంఎస్ఎమ్ఈ రంగం అత్యంత బలమైన స్తంభంగా మారిందన్నారు .
ప్రస్తుత ప్రపంచ వ్యాపార రంగంలో వ్యయ సమర్థత  చాలా అవసరం. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ఉత్పత్తుల ధరలు అందుబాటులో ఉండేలా వ్యాపారాలు చేయాలని పిలుపునిచ్చారు.ఉత్పాదకత, నాణ్యతను మరింత పెంపొందించడానికి పారిశ్రామికవేత్తలు ఆధునిక సాంకేతికతను అలవర్చుకోవాలని ఉప రాష్ట్రపతి  కోరారు.

**NSD**

---------------------------
**FIFA WC**

ఫిఫా ప్రపంచ కప్‌లో భాగంగా ఈ ఉదయం అమెరికాలోని న్యూజెర్సీ స్టేడియంలో జరిగిన గ్రూప్ 'ఎల్' మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 2-0 తేడాతో పనామాను ఓడించింది. జూడ్ బెల్లింగ్‌హామ్, హ్యారీ కేన్

చెరో గోల్ చేయడంతో ఇంగ్లాండ్ జట్టు గ్రూప్ 'ఎల్' లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. అమెరికాలోని ఫిలడెల్ఫియాలో జరిగిన ఇదే గ్రూప్‌కు చెందిన మరో మ్యాచ్‌లో క్రొయేషియా 2-1 తో ఘనాపై విజయం సాధించింది. ఈ గ్రూప్‌లో క్రొయేషియా రన్నరప్‌గా నిలవగా, ఘనా మూడో స్థానాన్ని దక్కించుకుంది.

**NSD**

-------------------------

## EVE IMD-WEATHER

అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో ఈరోజు అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. రాబోయే రెండు రోజుల్లో బీహార్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, కొంకణ్, గోవా, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, తెలంగాణ, విదర్భ, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే 3, 4 రోజుల్లో నైరుతి రుతుపవనాలు గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బీహార్‌లోని మరికొన్ని ప్రాంతాలకు, అలాగే ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాల్లోకి మరింత ముందుకు సాగడానికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, తూర్పు ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు, ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, ఉత్తరప్రదేశ్‌లలో ఈరోజు వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**NSD**

-------------------------

## DONALD TRUMP AVENUE - HYD

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో తన పేరు మీద ఒక రోడ్డుకు నామకరణం చేయడం పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో ఒక పోస్ట్ చేశారు. 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' నామకరణం గురించి

ప్రత్యేకంగా ప్రస్తావించిన ఆయన.. భారత్ లో ఒక రహదారికి పేరు పెట్టడం ద్వారా, ఈ ఘనత సాధించిన తొలి అమెరికా అధ్యక్షుడిగా  నిలిచానని పేర్కొన్నారు. ఈ గుర్తింపుపై హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కూడా కృతజ్ఞతలు తెలుపుతూ, ఇది ఇరు దేశాల మధ్య నిరంతరం బలపడుతున్న భాగస్వామ్యానికి నిదర్శనమని కొనియాడారు.

**NSD**

**-------------------------**

**SKS::AK NP-I**
**26.06.2026**

**PRESIDENT'S VISAKHAPATNAM VISIT**

Visakhapatnam District Collector M. Abhishikth Kishore and City Police Commissioner Shankhabrata Bagchi today reviewed security and protocol arrangements for the President of India's visit to Visakhapatnam on June 30. The officials inspected INS Dega, the President's travel routes and the meeting venue at Novotel. The Collector directed all departments to ensure seamless coordination and make foolproof arrangements for security, traffic management, sanitation, electricity, drinking water, medical services and emergency response, while strictly adhering to protocol. The Police Commissioner said comprehensive security measures, including traffic diversions, deployment of security personnel and surveillance, have been put in place to ensure the smooth conduct of the President's visit.<>

**ALLU MURALI/VIJAYWADA/2359 HRS**

**SHUKLA MP-I 28.06.2026**

**PM SEYCHELLES VISIT**

Prime Minister Narendra Modi will hold talks with President of Seychelles Patrick Herminie today. Both leaders will review the full spectrum of bilateral cooperation and exchange views on regional and international issues of mutual interest. A Report:

**V/C-AKSHIT (on gnr mail)**

***Today, Prime Minister Modi is scheduled to address the National Assembly of Seychelles and interact with members of the Indian diaspora. Later, Prime Minister Modi will participate in the National Day Celebrations at Roche Caiman. The Ministry said that a contingent of the Indian defence forces, along with two Indian Navy ships, will also take part in the celebrations. Prime Minister Narendra Modi is on a three day state visit to Seychelles to attend***

***the Golden Jubilee celebrations of the National Day of Seychelles as the Guest of Honour. This visit reaffirms the strong and enduring friendship between India and Seychelles and strengthens the shared commitment of both nations to enhance bilateral ties across all sectors. AKSHIT VEDYAN, AKASHVANI NEWS, DELHI.***

**CB/AKHSIT/0405**

**SHUKLA MP-II 28.06.2026**

**FIFA WC**

In the FIFA World Cup, England defeated Panama 2- nil in their Group L match at New Jersey Stadium in the United States this morning. Jude Bellingham and Harry Kane scored a goal each as England secured the the top spot of Group L.

In another Group L fixture, Croatia beat Ghana 2-1 in Philadelphia, United States. Croatia finished as runners-up in the group, while Ghana finished third and advanced to the Round of 32 as one of the tournament's best third-placed teams.

**RUPESH/NET/0447**

**SHUKLA MP-II 28.06.2026**

**VENEZUELA QUAKE TOLL**

The death toll in Venezuela's earthquakes has risen to 1,430. The latest figures were released as rescuers continued the search for survivors of the one-two punch of 7.2 and 7.5 magnitude earthquakes that devastated the South American nation on Wednesday. Families have reported at least 68,900 people missing. Venezuelans looking for loved ones and neighbours used shovels, heavy equipment, ropes and bare hands atop mounds of toppled concrete throughout La Guaira, one of Venezuela's hardest-hit states.

**CB/PTI/0454**

**SHUKLA MP-I 28.06.2026**

**ANUPRIYA PATEL - HEALTHCARE**

Union Ministers of State for Health and Family Welfare, Anupriya Patel has said that India had made significant progress in healthcare over

the past 12 years and is working toward the broader goal of universal health coverage, ensuring accessible, affordable and quality healthcare for every citizen. Speaking at the 9th edition of the Doctors' Day Conclave of a private media channel programme, Ms Patel said that the government had shifted its health approach from sick care to wellness and from purely curative care to comprehensive healthcare, with prevention at the center of its policy. She highlighted Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana (AB-PMJAY) as one of the world's largest health assurance programmes, covering around 62 crore people, and said it is helping families access treatment with financial protection. The Minister also noted that India now has about one lakh 84 thousand Ayushman Arogya Mandirs, which are serving as the first point of contact for patients and strengthening primary healthcare at the grassroots level. Ms Patel stressed that the rising burden of non-communicable diseases such as diabetes, hypertension and certain cancers is a major public health concern. She said timely screening for common cancers, along with diabetes and hypertension, is helping reduce both emotional and financial stress on families. **BYTE- ANUPRIYA PATEL**

**CB/ARZOO/AKSHIT/0419**

**PARAS EP-I 27-06-2026**

**GOYAL - INDIA UK**

Union Minister of Commerce and Industry Piyush Goyal, has urged Indian companies to strengthen engagement with their UK counterparts to translate emerging opportunities under the India-UK Comprehensive Economic and Trade Agreement (CETA) into sustained business growth. The Minister said this while leading the India-UK: Partners in Progress Business Plenary in London. The Ministry of Commerce and Industry said that the plenary was attended by leading industry representatives from both countries, who welcomed CETA as a transformative framework for strengthening bilateral trade and investment. The discussions highlighted the agreement's potential to promote long-term investment, technology partnerships, innovation, resilient supply chains and deeper economic cooperation between India and the UK.

The Ministry said that the engagements reaffirmed the strong

momentum behind the CETA and reflected the shared commitment of both governments and industry to translate the agreement into tangible trade and investment outcomes.

**<><>SAMARTH/AKSHIT/2102 HRS**

**REV. VP-MSME DAY**

Vice President C P Radhakrishnan said that the strength of any economy across the world lies in the contribution of its MSME sector. Addressing an event on MSME Day 2026 in New Delhi today, he said that in India, the MSME sector represents the courage and entrepreneurial spirit of first-generation entrepreneurs. The Vice President noted that the sector contributes nearly 50 per cent of the country's total exports while consistently maintaining high quality standards. **Mr Radhakrishnan added the MSME sector has become a strongest pillar in India's journey of becoming a Viksit Bharat by 2047.**

**BYTE-C P RADHAKRISHNAN**

**The Vice President noted that cost effectiveness is essential in the present global business arena. He added that the businesses should always work to make their products cost effective, without compromising over the quality. The Vice President also urged the entrepreneurs to adopt the modern technology to further enhance the productivity, production and quality.**